నేడు ధారూరు మండలంలో ఎమ్మెల్యే ఆనంద్ పర్యటన

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

ధారూరు, అక్టోబరు 7: నేడు ధారూరు మండలంలో వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ పర్యటించనున్నట్లు ధారూరు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాజునాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 6:30గంటలకు ధారూరు మండల పరిధిలోని ఎబ్బనూరు గ్రామంలో సీసీ రోడ్డు ప్రారంభిస్తారని, 7:00 గంటలకు హరిదాస్‌పల్లి గ్రామంలో సహకార సంఘం నూతన అదనపు భవనం శంకుస్థాపన, చింతకుంట గ్రామంలో సీసీరోడ్డు, ఫార్మేషన్ రోడ్డు ప్రారంభం, ధారూరు మండల కేంద్రంలో ఈద్గా పహరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన, కుక్కింద అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన, నర్సాపూర్‌లో సీసీరోడ్డు ప్రారంభోత్సవం, గడ్డమీది గంగారంలో సీసీ రోడ్డు, అల్లాపూర్ గ్రామంలో సీసీ రోడ్డు ప్రారంభం, పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన, అంపల్లి, కుమ్మరిపల్లి, మైలారం గ్రామంలో గ్రామ పంచాయతీ భవనాలకు శంకుస్థాపన, తరిగోపుల గ్రామంలో యూత్ బిల్డింగ్ ప్రారంభోత్సవం, నాగ్‌సాన్‌పల్లిలో పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాలు ఎమ్మెల్యే ప్రారంభిస్తారని తెలిపారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

తొరుమామిడిలో అభివృద్ధి పరుగులు

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ స్ఫూర్తి, ఇతర నాయకులు

బంట్వారం, అక్టోబర్ 7 : తొరుమామిడి గ్రామంలో రూ.60 లక్షలతో వివిధ సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలను నిర్మించామని సర్పంచ్ కె.స్ఫూర్తి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తొరుమామిడి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణం, స్థానికంగా ఉన్న ఉర్దూ మాధ్యమం పాఠశాలలో 'మన ఊరు-మన బడి' కార్యక్రమంలో చేపట్టిన అభివృద్ధి పనులను ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు ఖాజా పాషా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గం చెర్వు మల్లేషం, మండల పార్టీ అధ్యక్షుడు రాములు, ఇతర నాయకులు బల్వంత్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం నాయకుడు శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచ్‌లు నర్సింహులు, నర్సింహారెడ్డి, ఎంతూవో చంద్రప్ప, హెచ్ఎం తైహాబ్‌బేగం, ఏఈ శ్రవణ్‌కుమార్, నాయకులు అలంపల్లి శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి చాంద్‌పాషా, సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌కు సన్మానం

బంట్వారం, అక్టోబర్ 7 : బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే ఆనంద్ ఎంపిక చేయడంతో, శుక్రవారం మండల పరిధిలోని తొరుమామిడి గ్రామస్తులు, పార్టీ నాయకుడు బల్వంత్‌రెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీని మండలంలో బలోపేతం చేస్తానని చెప్పారు.

బస్వపూర్‌లో...

బస్వపూర్ గ్రామంలో పార్టీ నాయకుడు శివకుమార్, సర్పంచ్ నర్సింహులును గ్రామస్తులు, మండల నాయకులు నర్సింహారెడ్డి, మల్లేశంలు సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సుధాకర్‌గౌడ్, చందుసింగ్, శ్రీనివాస్, శ్రీకాంత్‌రెడ్డి, మైహిపాల్‌రెడ్డి, ఎల్లయ్య, బల్వంత్‌రెడ్డి, రాములు పాల్గొన్నారు.

యువత దేశానికి సేవలు అందించాలి

సిద్ధీశ్వర్ దంపతులను సన్మానిస్తున్న తహసీల్దార్ గణేశ్, జడ్పీటీసీ మధుకర్, సీఐ ఆంజనేయులు

మర్పల్లి, అక్టోబర్ 7 : యువత ఆర్మీలో చేరి దేశానికి సేవలు అందించాలని తహసీల్దార్ గణేశ్, జడ్పీటీసీ మధుకర్, మోమిన్‌పేట సీఐ ఆంజనేయులు పేర్కొన్నారు. మండల కేంద్రానికి చెందిన ఉప్పరి సిద్ధీశ్వర్ 20 ఏండ్లుగా ఆర్మీలో పని చేసి ఇటీవల పదవీ విరమణ పొందిన సందర్భంగా శనివారం సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మనము ధైర్యంగా జీవిస్తున్నామంటే జవానుల వల్లనే అన్నారు. జీరో డిగ్రీల వాతావరణంలో దేశ సరిహద్దుల్లో కుటుంబాలకు దూరంగా ఉండి దేశానికి సేవలు చేయడం అభినందనీయమన్నారు.. అనంతరం సిద్ధీశ్వర్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజమల్లయ్య, ఎంపీవో మహేశ్‌కుమార్, ఏపీవో అంజిరెడ్డి, నాయకులు బి.రమేశ్, సిద్ధీశ్వర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నేడు మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి రాక

మొయినాబాద్, అక్టోబర్ 7: సురంగత్, కేతిరెడ్డిపల్లి గ్రామాల్లో నిర్వహించే వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో రాష్ట్ర సమాచార, గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి ఆదివారం పాల్గొననున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు డి మహేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని సురంగల్ గ్రామంలో ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహంతో పాటు సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం ఉదయం 8.30 గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. మంత్రితో పాటు ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే యాదయ్యపాల్గొంటారని పేర్కొన్నారు.

దోచుకు తినడమే కాంగ్రెస్ నైజం

కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

ఏర్పుమళ్లలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

బొంరాస్‌పేట, అక్టోబర్ 7 : ప్రజాధనాన్ని దోచుకు తినడమే కాంగ్రెస్ పార్టీ నైజమని కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి విమర్శించారు. శనివారం బొంరాస్‌పేట మండలంలోని ఏర్పుమళ్లలో బుడగజంగం, ముదిరాజ్ సంఘం కమ్యూనిటీ భవనాలు, వైకుంఠధామాన్ని, మన ఊరు-మనబడి పాఠశాలను ప్రారంభించి, గ్రామ పంచాయతీ భవన, పల్లె దవాఖాన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దుద్యాల మండలంలోని వాయిల్లగడ్డతండాకు బీటీ రోడ్డు, హాకీంపేట గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం మహిళలకు బతుకమ్మ చీరలు, రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు, యువకులకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నిర్వహించిన సమావేశాల్లో పట్నం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ 50 ఏండ్లు దేశాన్ని, రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ పేదలకు ఏం చేసిందని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ సంపదను సృష్టించి పేదలకు పంచుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఆచరణకు సాధ్యంకాని హామీలతో ప్రజలను మభ్యపెట్టడానికి కాంగ్రెస్ నాయకులు ప్రయత్నిస్తున్నారని, ప్రజలు వారి మాటలు నమ్మొద్దని సూచించారు. మన ఊరు-మనబడి కార్యక్రమాన్ని చేపట్టి రూ.7300 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఏర్పుమళ్ల గ్రామ అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేస్తానని, కాకరవాణి ప్రాజెక్టు కాలువల మరమ్మతుకు రూ. కోటి మంజూరు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ హేమీబాయి, వైస్ ఎంపీపీ శ్రావణ్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, బొంరాస్‌పేట, దుద్యాల మండలాల బీఆర్ఎస్ అధ్యక్షులు కోట్ల యాదగిరి, చాంద్‌పాషా, మాజీ వైస్ ఎంపీపీ నారాయణరెడ్డి, సర్పంచ్ పార్వతమ్మ, ఎంపీటీసీ వెంకటమ్మ, ఎస్ఎంసీ చైర్మన్ అనంతయ్య, గ్రామ మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు రాములు, ఎంతూవో రాంరెడ్డి పాల్గొన్నారు.

కూలీల సంక్షేమానికి సర్కార్ కృషి

కూలీలకు మందులను అందజేస్తున్న సర్పంచ్

దోమ, అక్టోబర్ 7 : ప్రభుత్వం కూలీల సంక్షేమానికి కృషి చేస్తున్నదని సర్పంచ్ రాజిరెడ్డి అన్నారు. శనివారం దోమ గ్రామ పంచాయతీ వద్ద లేబర్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో కూలీలకు ప్రభుత్వ వైద్య బృందంతో ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి తగిన మాత్రలను అందజేసే కేంద్రాన్ని వైద్య బృందంతో కలిసి సర్పంచ్ రాజిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కూలీల కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి కూలీకి అందే విధంగా కృషి చేస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోపాల్‌గౌడ్, వార్డు సభ్యుడు ఆంజనేయులు, రజక సంఘం నాయకులు లక్ష్మణ్, సిద్దు పాల్గొన్నారు.

శిక్షణలో భాగంగా ఎంపీడీవోగా బాధ్యతలు

శిక్షణలో భాగంగా ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరిస్తున్న ట్రైనీ కలెక్టర్ నారాయణ్ అమిత్

ధారూరు, అక్టోబర్ 7 : మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా వికారాబాద్ ట్రైనీ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలే పాటి శనివారం బాధ్యతలు స్వీకరించారు. శిక్షణలో ఆయన భాగంగా ఈ విధులు నిర్వహిస్తున్నారు. ధారూరు ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్ జనగామ జిల్లాకు అదనపు డీఆర్‌డీఏగా పదోన్నతిపై వెళ్లారు. వీరి వెంట తహసీల్దార్ భువనేశ్వర్, ఎంపీవో షఫీవుల్లా ఉన్నారు.

క్రీడాకారులకు కిట్లు అందజేత

మర్పల్లి, అక్టోబర్ 7 : గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను వెలికి తీసేందుకు ప్రభుత్వం క్రీడా సామగ్రిలను పంపిణీ చేస్తున్నదని సర్పంచ్ జయ దయాకర్ అన్నారు. శనివారం మండలంలోని బూచన్‌పల్లి గ్రామంలో ప్రభుత్వం నుంచి వచ్చిన క్రీడా సామగ్రిని, టీ షర్ట్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు మధుకర్, దయాకర్, మల్లేశం, క్రీడాకారులు పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి, టీ షర్ట్స్‌లను అందజేస్తున్న సర్పంచ్ జయదయాకర్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★ మేడ్చల్ కల్లకల్, కండ్లకోయ IT పార్క్ దగ్గర 28 ఎ. HMDA/ RERA అప్రూవ్డ్, గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో 183- 300 చ॥గ॥ల ప్లాట్స్, గ॥ 19,999/- బ్యాంక్ లోన్. ఫోన్: 7799881102 / 03. NT-1932

WANTED

★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో॥ + వ॥ + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844. NT-320501

★ Wanted ITI/Diploma Candidates (0-3 Yrs Exp.) in Volty Nxt Energy. IDA Kukatpally, Hyderabad. Ph: 9030307382, 9701404676. NT-318339

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి : 80966 77665
తాండూర్/కొడంగల్ : 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962